


# డార్నింగ్ ఫూట్

## ఈ టుటోరియల్ లో మీరు ఉషా జానోమ్ డార్నింగ్ ఫూట్ ని ఎలా ఉపయోగించాలో తెలుసుకుంటారు.



ఈ ఫూట్ కి రెండు ప్రయోజనాలు ఉన్నాయి, ఒకదాన్ని మెండింగ్ కోసం మరొకదాన్ని ఫ్రీ మోషన్ ఎంబ్రాయిడరీకి కి ఉపయోగించవచ్చు. ఈ డార్నింగ్ ఫూట్ కుట్లు సరిగ్గా పడేలా, కుట్లు స్కిప్ అవ్వటాన్ని తగ్గించి మీరు సూది కింద ఫ్యాబ్రిక్ ని ఫ్రీగా పోనిస్తున్నప్పుడు మీ వేళ్లని కాపాడుతుంది.

ఈ పాఠానికి మీకు కావాల్సినవి: ఉషా జానోమ్ డార్నింగ్ ఫూట్, సాధన చేయటానికి ఒక చదరపు గుడ్డముక్క ఫ్రీ మోషన్ డార్నింగ్ ని ఎంబ్రాయిడరీ డిజైన్స్ ని చేయటానికి ఉపయోగిస్తారు, చినిగిపోయిన ఒక గుడ్డముక్కని మెండింగ్ చేయటం నేర్చుకోవటానికి కావాల్సినవి, చినిగిపోయిన ఫ్యాబ్రిక్ కి మ్యాచ్ అయ్యే, ఆ చినిగిన భాగాన్ని కవర్ చేయటానికి సరిపోయే గుడ్డముక్క, ఎంబ్రాయిడరీ హూప్, మార్కర్, కొలత టేపు, దారం మరియు కత్తెర.

డార్నింగ్ ఫూట్ ని ఉపయోగించి ఒక చినిగిపోయిన గుడ్డని ఎలా మెండ్ చేయాలో నేర్చుకోవటంతో ఈ పాఠాన్ని మొదలుపెడదాం. నార్మల్ ప్రెసర్ ఫూట్ ని తీసేసి డార్నింగ్ ఫూట్ ని పెట్టాలి. ఈ స్టెప్ ని జాగ్రత్తగా చూడండి. నేనెలా చేసానో చూడండి. మెషిన్ కి స్క్రూ ద్వారా డార్నింగ్ ఫూట్ పైట్ పోర్షన్ ని ఈవిధంగా అనుసంధానించాలి. డార్నింగ్ ఫూట్ లాంగ్ ఆర్మ్, నీడిల్ క్లాంప్ స్క్రూ మీద ఉండాలి.

పాదాన్ని పెట్టిన తర్వాత సూది ప్లేట్ నుండి ఫీడ్ డాగ్ ని తొలగించాలి. దాన్ని తొలగించటానికి మెషిన్ ముందు భాగాన్ని తెరిచి, ఫీడ్ డాగ్ ని బయటికి లాగాలి.. ఇదిగో ఈవిధంగా.. ఆ తర్వాత ముందు భాగాన్ని మూసివేయాలి.




అ తర్వాత మీ మెషిన్ ని సెట్ చేసుకోవాలి. త్రెడ్ టెన్షన్ ని మూడు, నాలుగు మధ్య పెట్టుకోవాలి, స్టిచ్ ఏ ని ఎంపిక చేసుకోవటానికి పాటర్న్ డయల్ని సెట్ చేసుకోవాలి, ఇక మీకు నచ్చిన విధంగా కుట్టు పొడవుని సెట్ చేసుకోవాలి.

ఇప్పుడు చినిగిపోయిన గుడ్డముక్కని తీసుకుని, మ్యాచింగ్ గుడ్డ ఎక్స్ట్రా ప్యాచ్ ని చినుగు కింద పెట్టాలి.









కలిపిపెట్టిన ఈ గుడ్డముక్కలని డార్నింగ్ పాదం కింద పెట్టాలి. సూదిని కిందికి దించి, కుట్టటం మొదలుపెట్టాలి. ముందుగా చినిగిన గుడ్డ పొడవునా పైన కింద వరుసగా కుట్టాలి, దాంతో చిన్నగుడ్డముక్క దానికి అటాచ్ అవుతుంది.


నిలువు కుట్లు వేయటం పూర్తవ్వగానే, అది గట్టిగా ఉండేందుకు అడ్డు వరుసలో కూడా కుట్లు వెయ్యాలి. ఇందుకు ప్రెసర్ ఫూట్ ని పైకెత్తి గుడ్డని 90 డిగ్రీల కోణంలో తిప్పాలి. ప్రెసర్ ఫూట్ ని దించి చినుగు అంతటా అడ్డంగా కుట్లు వేయటం మొదలుపెట్టాలి.

కుట్లతో ఆ చినుగు చక్కగా కవర్ అయిన తర్వాత, మిగిలిన దారాన్ని కట్ చేయాలి, ఇది పూర్తైంది. మీరు ఇప్పుడు నేర్చుకున్న దాని గురించిన ఎగ్జైట్మెంట్ ముగిసిందంటే, ఒకసారి ఊపిరి పీల్చుకోండి, ఎందుకంటే ఈ పాదాన్ని ఇంకోదానికీ ఉపయోగిస్తారు, మీరది ఖచ్చితంగా నేర్చుకోవాలి.






ఫ్రీ మోషన్ ఎంబ్రాయిడరీ



ప్రాక్టిస్ ఫ్యాబ్రిక్ మధ్యలో 6 సెంటీమీటర్ల స్క్వేర్ గీయటం ద్వారా మొదలుపెట్టండి. చదరం గీచిన తర్వాత ఫ్యాబ్రిక్ ని హూప్ చేయండి.







హూప్ రెండు రింగులని ఊడదీయండి. బయటి రింగ్ ని (స్క్రూ మెకానిజమ్ ఉన్న స్క్రూ ఒకటి) ముందు పెట్టండి, దానిపైన గుడ్డని పరవండి. ఇప్పుడు చిన్న లోపలి రింగ్ ని పైన పెట్టండి, గుడ్డ రెండు ఫ్రేమ్స్ మధ్యలో గట్టిగా ఉంటుంది. గుడ్డ సరిగ్గా పట్టుకుని ఉండేలా స్క్రూని టైట్ చేయాలి.

ఇప్పుడు మనం చదరం లోపల డార్నింగ్ పాదంతో ప్రాక్టీస్ చేయటం మొదలుపెట్టవచ్చు. మెషిన్ కింద హూప్ ని పెట్టండి, చదరం పైన సూది వచ్చేలా పెట్టుకోవాలి. మీరు కుట్టటం మొదలుపెట్టటానికి ముందు సూది కింద ఉందా అని చూసుకోవాలి.

చదరం లోపల నేరుగా వరుసలో కుట్టేలా చూసుకోవాలి, కానీ కుట్టలేకపోయినా బాధపడకండి. ఎలా కుట్టాలో మీరు త్వరలోనే నేర్చుకుంటారు. ఈ పాదానికి ఉన్న తమాషా ఏమిటంటే ఫ్లెక్సిబులిటి, ఇది మీరు ఎటువైపు తిప్పి కుట్టినా అటువైపు ఫ్రేమ్ తోపాటే కదులుతుంది. మీరు చదరం చివరికి వచ్చిన తర్వాత వ్యతిరేకదిశలో ఫ్రేమ్ ని కదిపితే చాలు, కుట్లు వెనకవైపు పడుతుంటాయి.

కుట్లని పైకి, కిందికి వేస్తూనే ఉండండి, మీ వేగాన్ని పెంచటానికి ప్రయత్నించండి, మీరు స్ట్రయిట్ లైన్స్ వేయటం అలవాటు అయ్యేంత వరకు అలా వేయండి. కుట్టు పొడవు పెద్దదిగా చేసేందుకు మీరు వేగంగా మూవ్ చేయాలి.

అలవాటైన తరువాత, లైన్స్ ని దగ్గరగా కుట్టండి, స్ట్రయిట్ లైన్ లో ఆరితేరిన తర్వాత హూప్ ని మూవ్ చేస్తూ కర్వ్స్ ప్రయత్నించండి. ఇది ఆసక్తికరంగా లేదా? మీరు ఇప్పుడు కుట్టిన కుట్లు గజిబిజిగా ఉన్నా కూడా అదీ ఒక కళగానే కుట్టినట్టు కనిపిస్తోంది, అవునా?

స్ట్రయిట్ లైన్స్ ని, కర్వ్ లైన్స్ ని యూజ్ చేసి ఫ్రీ మోషన్ ఎంబ్రాయిడరీని ఎలా చేయాలో మీరిప్పుడు నేర్చుకున్నారు, ఇక ముందే గీసిన పాటర్న్స్ ని ప్రయత్నించండి. మీరు ఈ టెక్నిక్ ని ఏ రకం ఫ్రీ మోషన్ ఎంబ్రాయిడరికైనా ఉపయోగించవచ్చు. సృజనాత్మకంగా ఉండండి, మీ సొంత కళాఖండాన్ని తయారుచేసుకోండి. ఈ పాదం బహుముఖప్రజ్ఞతో తమాషాలు చేయండి.

అన్నీ చెయ్యండి – ఫ్రీ హ్యాండ్ డిజైన్స్ ని గీయండి, అబ్-స్ట్రాక్ట్స్ ని లేదా జియోమెట్రికల్ ని గీయండి, మీ డార్నింగ్ నైపుణ్యాలను పరీక్షించుకోండి. మీ పాత డెనిమ్స్ ని లేదా బాగా బోరింగ్ గా ఉన్న ఏ దుస్తులనైనా, కొత్తగా చేయాలనుకుంటే నేను మీకు ధీమాగా చెప్తున్నాను, ఈ ఒక్క టూల్ ని మీరు యూజ్ చేయవచ్చు. ఫ్యాబ్రిక్ అర్ట్ ని క్రియేట్ చేయటానికి డార్నింగ్ మీరు టెక్చర్ గా కూడా ఉపయోగించుకోవచ్చు.